www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 4 అక్టోబర్ 2025
5
తూర్పుగోదావరి



7న విజయవాడలో ఫ్యాప్టో రాష్ట్ర స్థాయి ధర్నా

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఈ నెల 7న విజయవాడలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి ధర్నాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా పోరుబాట చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా వివిధ రూపాల్లో ఆందోళనలను నిర్వహించామన్నారు. పలు జిల్లాల్లో జాతాలు నిర్వహించామని తెలిపారు. అయినా ప్రభుత్వంలో స్పందన కరువైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి 16 నెలలు పూర్తయినా ఏ ఒక్క ఎన్నికల హామీ అమలుకు నోచు కోలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో పోరాటానికి దిగాల్సి వచ్చిందన్నారు. విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహించబోయే పోరుబాటకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

ప్రణాళికలు జాస్తి... ఆచరణ నాస్తి

ప్రారంభానికి నోచుకోని పుష్కర పనులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి పుష్కర పనులు రెండు అడుగులు ముందుకు నాలుగడుగులు వెనక్కి అన్న చందంగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తామంటూ ప్రకటనలు గుప్పించిన విషయం విదితమే. ప్రభుత్వ పెద్దలు వేదికలపై చారిత్రక నగరి రాజమహేంద్రి నగరం రూపు రేఖలు మార్చుతాం... అంటూ వాగ్దానాలు సైతం చేశారు. ఇటీవల వారణాసిలో గంగానది పుష్కరాలకు భారీ స్థాయిలో యాత్రికులు పోటెత్తారు. అదే స్థాయిలో ఇక్కడ వస్తారని అధికార యంత్రాంగం అంచనాలు వేస్తోంది. గత గోదావరి పుష్కరాలలో తొక్కిసలాట నేపథ్యంలో పదుల సంఖ్యలో యాత్రికులు మృత్యువాత పడిన విషయం విదితమే. గత అనుభవాలు పునరావృతం కాకుండా యాత్రికులకు మెరుగైన వసతులతో పాటు సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. అయితే అందుకు తగినట్లుగా అధికార యంత్రాంగం ప్రణాళికలు కూడా రూపొందించింది. రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ పుష్కరాల నేపథ్యంలో కీలకమైన పనుల్లో ఒకటైన రాజమహేంద్రవరంలో రహదారుల విస్తరణ చేపట్టాల్సి ఉంది. నగర పరిధిలో యాత్రికుల అవసరాలకు తగ్గట్లుగా సుమారు 23 రోడ్లు విస్తరణ చేపట్టాలని గుర్తించారు. ప్రణాళికలు రూపొందించారు. అయితే ఇప్పటి వరకూ రహదారుల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టలేదు. ఇప్పటికే పెరిగిన రద్దీతో కిటకిట లాడుతున్న రహదారులు నగర జీవికి నరకం చూపిస్తున్నాయి. పుష్కరాల నేపథ్యంలోనైనా త్వరితగతిన పనులు ప్రారంభించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపిస్తారని నగర వాసులు ఎదురు చూస్తున్నారు.

పుష్కరాల పేరుతో ప్రధాన రైల్వే స్టేషన్ విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ పనుల తమ ఘనత అంటూ మాజీ ఎంపి, ప్రస్తుత ఎంపీ పోటా పోటీగా ప్రచారం చేసుకుంటున్న విషయం విధితమే. అయితే అక్కడ మున్సిపల్ ఆర్ అండ్ బి కలిసి రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఆ దిశగా అడుగులు పడకపోవటంతో రహదారుల నిర్మాణం చేపట్టలేదు. అదే విధంగా పుష్కర నగరాలను 5 చోట్ల నిర్మించాల్సి ఉంది. నగర కార్పొరేషన్ ఉన్నతాధికారులు పుష్కర నగరాల్లో ఏర్పాట్లపై నివేదిక సిద్ధంగా ముందుకు కదలకపోవటం విమర్శలకు దారి తీస్తోంది. పుష్కరాలలో స్నాన ఘట్టాలు అంత్యంత కీలకమైనవి. గత పుష్కరాలకు నిర్మించిన ఘాట్లలో కొన్ని ఇప్పటికే శిధిలావస్థలకు చేరుకున్నాయి. మరి కొన్ని మరమ్మతులు చేయాల్సి ఉంది. అదే విధంగా 17 ఘాట్‌లను విస్తరించాలని పాలనా యంత్రాంగం ప్రణాళికలురూపొందించింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొన్ని పనులకు పుష్కర ఘాట్ వద్ద శంకుస్థాపన కూడా చేసిన విషయం విధితమే. అయినప్పటికీ ఆచరణలో అడుగులు పడలేదు. పుష్కర పనుల నేపథ్యంలో గత నెలలో పురపాలక శాఖ మంత్రి నారాయణ వివిధ శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరం ఈ కార్యక్రమానికి వేదికైంది. అధికారులు పని తీరుపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసి సమావేశాన్ని ముగించారు. వివిధ శాఖలను సమన్వయం చేసి పనులు వేగవంతం చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, జిల్లా ఇన్చార్జి మంత్రులపై ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టకపోవటం నగర ప్రజలతో పాటు, నగరానికి రాబోయే యాత్రికులను కలవరానికి గురి చేస్తోంది. సమావేశాలు, సమీక్షలకే పనులు పరిమితమవ తున్నాయి తప్ప పట్టాలెక్కట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



గత పుష్కరాలకు కిక్కిరిని కోటిలింగాల ఘాట్

సహేతుకంగా పుష్కర పనుల అంచనాలు

అధికారులకు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశం

గోదావరి పుష్కరాలు -2027 నిర్వహణకు సంబంధించి నగరపాలక సంస్థ తరపున ప్రతిపాదనలను సహేతుకంగా రూపొందించి నివేదించాలని కలెక్టర్, ఇన్‌ఛార్జి కమిషనర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలుత 21 రహదారుల విస్తరణకు సంబంధించి రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీ దష్ట్యా ముందుగా కోరుకొండ రోడ్డు, ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్డు, మోరంపూడి జంక్షన్ నుంచి శ్యామలా టాకీస్ వరకు రహదారి విస్తరణ పనులను చేపట్టాలన్నారు. మంచినీటి సరఫరాకు సంబంధించి ప్రతిరోజూ పరీక్షలు చేయాలన్నారు. అలాగే ప్రైవేట్ వాటర్ ప్లాంట్‌ల వద్ద కూడా టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పుష్కర పనులపై సమీక్షించారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్, ఘాట్ల అభివృద్ధి, ట్రాఫిక్ మళ్లింపు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై సమావేశంలో చర్చించారు. కేవలం పుష్కరాల పేరుతో తాత్కాలిక ఏర్పాట్లు చేయకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని నిర్ణయించారు. దీర్ఘకాలిక విధానంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పన, పర్యాటకంగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. గత పుష్కరాల దృష్ట్యా.. ఈసారి యాత్రికులకు సరిపడా వసతి సదుపాయాల కోసం పాఠశాలలు, కళ్యాణ మండపాలు, హోటళ్లు, గెస్ట్ హౌస్‌లను చూడాలన్నారు. ప్రతి పుష్కర ఘాట్ వద్ద పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజావల్లీ, సిటీ ప్లానర్ జి.కోటయ్య, సీపీఓ(రుడా)జీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఇఇలు మదర్సా అలీ, మాధవి, రెవెన్యూ అధికారులు సిహెచ్.శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎమ్‌డి అబ్దుల్ మాలిక్, సిఒసి ఇన్‌ఛార్జి రవితేజ, అకౌంటెంట్ నాగమణి, సిఎంఎం రామలక్ష్మి, ఎసిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ నిర్వహించిన సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులు

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రత్యేక వ్యవసాయ పద్ధతులు అనుసరించడం ద్వారా ప్రకతి వ్యవసాయంలో కూడా అధిక దిగుబడులు సాధ్యమవుతాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఆ దిశగా రైతులను ప్రోత్సహిం చాలని ఆమె అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో వ్యవసాయ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో వరి పంటలో ఇప్పటివరకు 99.24 శాతం ఇ-పంట నమోదైందన్నారు. మొత్తం అన్ని పంటలు కలిపి 71.54 శాతం నమోదు పూర్త యిందని తెలిఆపరు. అక్టోబర్ 30 వరకు ఇ-పంట నమోదు గడువు ఉన్నందున 100 శాతం నమోదయ్యేలా చూడాలన్నారు. రైతులు వరి పంటలో కృత్రిమ ఎరువులు తగ్గించి సహజ పద్ధతులు అవలంబిస్తే అధిక దిగుబడి సాధ్యమవుతుందన్నారు. ఈ అవగాహనను క్షేత్ర స్థాయిలో రైతులకు కల్పించాలని సూచించారు. ఖరీఫ్-రబీ సీజన్ల మధ్యలో పచ్చిరొట్ట పంటలు వేసి భూమికి పోషకాలు అందేలా చేయడం వల్ల ఎరువుల వాడకం తగ్గుతుందన్నారు. అలాగే కలుపు మందుల వినియోగం కూడా తగ్గుతుందని వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను గుర్తించి, రాయితీపై వ్యవసాయ డ్రోన్లు అందించడం ద్వారా వారికి ఉపాధి కల్పించాలని కలెక్టర్ సూచించారు. సిసిఆర్‌సి కార్డులు కలిగిన ప్రతి కౌలు రైతుకు వ్యవసాయ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని గుర్తించి ఆ గ్రామంలో ప్రకీతి వ్యవసాయాన్ని ఆదర్శంగా అభివద్ధి చేయాలని అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రాబోయే రబీ సీజన్‌లో రైతులు ఎంత మేర యూరియా అవసరమో అంత మేరకే తీసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అక్టోబర్ నుంచి మార్చి వరకు 52,532 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని వ్యవసాయ అధికారులు వివరించారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, డిపిఎం (ఎం ఎఫ్) బి తాతా రావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కీర్తి చేకూరి

వరద ఉధృతిలోనూ 108 సేవలు

ప్రజాశక్తి - సీతానగరం

వరద ఉధృతిని సైతం లెక్క చేయకుండా 108 సిబ్బంది వైద్యసేవలు అందించి మానవత్వాన్ని చాటారు. శుక్రవారం ఉదయం ఆరున్నర గంటలకు ములకల్లంకకు చెందిన ఎం.అనసూయ(85) తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆమె కుటుంబ సభ్యులు 108కి సమాచారం ఇచ్చారు. లంకలోకి అంబులెన్స్ వెళ్ళడానికి వీలు లేకుండా రోడ్డు మార్గం పూర్తిగా గోదావరి వరదతో నిండిపోయింది. వెంటనే 108 వైద్య సిబ్బంది నాటు పడవపై అవతల వైపు గోదావరి ఒడ్డుకి చేరుకుని అక్కడి నుంచి రోగిని స్ట్రక్చర్‌పై ఎక్కించి నాటుపడవపై బొబ్బిల్లంక వైపు గోదావరి ఒడ్డుకు చేర్చారు. అక్కడ నుంచి 108లో ఆసుపత్రికి తరలించారు. ఈ సంరద్భంగా 108 పైలట్ బూసి లక్ష్మణరావు, ఇఎంటి సిహెచ్ నాగలక్ష్మిలను 108 డిస్ట్రిక్ట్ మేనేజర్ దాసరి రాజు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ కపిల్ దేవ్ అభినందించారు.



పడవపై రోగిని తరలిస్తున్న 108 సిబ్బంది

స్వర్ణాంధ్రకు స్వచ్ఛ ఎన్‌జిఒ అవార్డు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం కేంద్రంగా 27 ఏళ్లగా వివిధ సామాజిక సేవలు అందిస్తున్న సర్ణాంధ్ర స్వచ్ఛంద సంస్థకు స్వచ్ఛ ఎన్‌జిఒ అవార్డు దక్కింది. స్వచ్ఛాంధ్ర మిషన్ చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడానికి స్వర్ణాంధ్ర సంస్థ చేసిన కృషికి గాను ఈ అవార్డు దక్కిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ నెల 6న స్వర్ణాంధ్ర అధినేత గుబ్బల రాంబాబు ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమకు స్వచ్ఛ ఎన్‌జిఒ అవార్డు దక్కడం ఆనందంగా ఉందన్నారు. 1998 నుంచి తాము పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్నామని గుర్తుచేసుకున్నారు. రాజమహేంద్రవరం నగరాన్ని సుందరంగా మార్చడానికి దోమల నిర్మూలనకు ఇంటింటా మరుగుదొడ్ల గొట్టాలకు నెట్స్ ఏర్పాటు చేశామని తెఇపారు. నగరంలో పచ్చదనం కోసం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ బాధ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. డస్ట్ బిన్లను పంపిణీ చేశామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహనా కార్యక్రమాలను చేపట్టామన్నారు. స్వర్ణాంధ్ర కుట్టు శిక్షణ విద్యార్థినులతో గుడ్డ సంచులు కుట్టించి పంపిణీ చేశామన్నారు. స్వర్ణాంధ్ర బాధ్యతగల స్వచ్ఛంద సంస్థగా మరింత ఉత్సాహంతో స్వచ్ఛ ఆంధ్ర కోసం పనిచేస్తుందని తెలిపారు. అవార్డు రావడం పట్ల స్వర్ణాంధ్ర గౌరవ సలహాదారు సినీ హీరో సుమన్, అధ్యక్షులు రంకాని వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సిపి.రెడ్డి, వ్యవస్థాపకులు పడాల రామిరెడ్డి తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

జిఎస్ఎల్ వ్యర్థాలను నివారించాలి

ప్రజాశక్తి - రాజానగరం

జిఎస్ఎల్ మెడికల్ కళాశాల నుంచి వస్తున్న ఆసుపత్రి వ్యర్థాలను రావుల చెరువు గట్టు వద్ద డంప్ చేయడాన్ని నిలిపేయాలని రాజానగరం గ్రామ సభలో పలువురు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ నుంచి సూర్యారావుపేటను ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయడంపై శుక్రవారం గ్రామ సభను నిర్వహించారు. సర్పంచ్ కుందేటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సూర్యారావుపేటను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని పి.సురేష్, ప్రసాద్ తదితరులు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ ఎప్పటిలాగే కొనసాగాలని వార్డు సభ్యుడు ప్రగడ చక్రి, జక్కంపూడి సూరిబాబు తదితరులు వినతిపత్రం ఇచ్చారు. దీనిపై ఇరువురి మధ్య వాగ్వావాదం చోటు చేసకుంది. అలాగే జిఎస్ఎల్ మెడికల్ కళాశాల వ్యర్థాలను ట్రాక్టర్లలో రావులచెరువు గట్టు చెంతనున్న శ్మశానంలో డంప్ చేయడాన్ని నిలుపుదల చేయాలని మాజీ ఉపసర్పంచ్ కామిశెట్టి విష్ణు శేఖర్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ గ్రామసభలో సచివాలయం కార్యదర్శులు ఎన్.ప్రసాద్, టి.దుర్గాభవాని, ఎన్.శాంతి, విఆర్ఒ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో వినతులు అందిస్తున్న వార్డు సభ్యులు

ఎంపిడిఒగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం ఎంపిడిఒగా మడిపల్లి శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటి వరకు పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండల విస్తరణాధికారిగా విధులు నిర్వహించారు. ఉద్యోగోన్నతిపై ఉండ్రాజవరం వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు మండల పరిషత్ పాలనాధికారి వివివిఎస్.రామారావు, మండల విస్తరణాధికారి ఆంజనేయ శర్మ, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.



ఎంపిడిఒకు స్వాగతం పలుకుతున్న అధికారులు,సిబ్బంది

వేగులమ్మ గుడి వద్ద 2వేల మందికి అన్నదానం

గోపాలపురం : పెద్దాపురం గ్రామ శివారులో రేగులమ్మ తల్లి గుడి వద్ద శుక్రవారం 2వేల మందికి అన్నదానం నిర్వహించారు. దసరా వేడుకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఆలయం వద్ద ఏటా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం, పలు ప్రదర్శను ప్రజలు తిలకించారు. గ్రామ పెద్దలు కొర్లపాటి. అన్నవరం, గన్నిన మురళి, పిన్నమనేని.దత్తాత్రేయుడు, కొడవటి వెంకటేశ్వరరావు, తానింకి.సత్యనారాయణ (బాబి) పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కొవ్వూరు

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి నాతి బుజ్జి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొవ్వూరు గహ నిర్మాణ శాఖ కార్యాలయంలో నిర్మాణ పనుల పురోగతిపై ఆమె సమీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఇల్లు సామూహిక గృహప్రవేశాలు చేయనందునందున అసంపూర్తిగా ఉన్న ఇల్లు నిర్మాణాలు పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహాలు నిర్మాణ దశలవారీగా, మండలాల వారీగా పురోగతిపై సమీక్షించారు. కొవ్వూరు రూరల్ మండలంలో పురోగతి తక్కువగా ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారు సిహెచ్.వేణుగోపాల్, టి.శేఖర్‌బాబు, పిఎస్.చాంబర్లీన్, కెఎస్.చక్రవర్తి, ఆర్.శివదాదా, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు తూట్లు

అధిక ధరకు మద్యం అమ్మకాలు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో మద్యం దుకాణాల నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తునానరు. మద్యాన్ని అధిక ధరలకు అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌పి కంటే ఒక్కో మద్యం సీసాపై రూ.10 నుంచి రూ.20 వరకూ అదనంగా వసూలు చేస్తున్నారని మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు. నిబంధనల ప్రకారం, మద్యం దుకాణదారులు ఎటువంటి అవకతవకలకు లేదా అక్రమాలకు పాల్పడినా, అదనపు ధరలు వసూలు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, లైసెన్స్‌ను రద్దు చేసే అధికారం అధికారులకు ఉంటుంది. కాని ఇక్కడ ఇలాంటి నిబంధనలు ఏవీ అమలు కావట్లేదు. క్షేత్రస్థాయిలోని ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఫిర్యాదు చేస్తే మొత్తానికే మోసం వస్తుందనే ఆలోచనతో మందుబాబులు సైతం ముందడుగు వేయట్లేదు. ఫిర్యాదు చేస్తే కార్యాలయాల చుట్టూ తిరిగే ఓపిక లేక మిన్నకుంటున్నామని వారంటున్నారు. మద్యం అధిక ధరలను అరికట్టాలని వారు కోరుతున్నారు.

కార్పొరేట్ల కోసమే పనిగంటల పెంపు

ప్రజాశక్తి - నిడదవోలు

కార్పొరేట్ల ప్రయోజనాలను చేకూర్చేందుకే కూటమి సర్కారు పనిగంటలను పెంచిందనిఆంధ్రప్రదేశ్ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రవ్వ సురేష్ కుమార్ అన్నారు. 13గంటల పని విధానాన్ని నిరసిస్తూ అభ్యుదయ పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇందిరా నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. తమ హక్కులను కాపాడాలంటూ నినదించారు. ఈ సందర్భంగా రవిమకుమార్ మాట్లాడారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. కార్పొరేట్‌ల ఒత్తిడి మేరకు మోడి విధానాలకు తలొగ్గే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మ కుమార్ మాట్లాడుతూ షాపింగ్ మాల్స్, ప్రైవేటు వ్యాపార సంస్థలు, కర్మాగారాల యజమానుల జేబులు నింపేందుకు కార్మికుల బతుకులను కూటమి ప్రభుత్వం పణంగా పెడుతుందన్నారు. అంతర్జాతీయ కార్మిక నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్ణయం ఉందన్నారు. తక్షణమే పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంటు రాజీవ్, యాదాల రమణ, యెల్లమిల్లి కార్తీక్, బాలు, రత్తయ్య , పాలంగి చంద్ర రాజు, విశ్వాశ్ రాధాకష్ణ, యాదాల ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్


ప్రజాశక్తి - కొవ్వూరు

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 11 ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. వీటిలో ప్రధానంగా రెవెన్యూ సమస్యలు, పింఛన్లు అందించాలని ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ద్వి సభ్య కమిటీ సభ్యులు సుబ్బరాయుడు చౌదరి, కె.రామకృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిన్ని పాల్గొన్నారు.

6న జిల్లా స్కూల్ గేమ్స్ సెలెక్షన్స్

రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం ఎస్‌కెవిటి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ 6వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని డిఎస్ఇఒ కంది వాసుదేవరావు తెలిపారు. ఫుట్‌బాల్ అండర్-14 బాయ్స్ అండ్ గర్ల్స్, కరాటే అండర్ 14, 17 బాయ్స్ అండ్ గర్ల్స్ ఎంపికలు జరుగుతాయన్నారు. జిల్లాలో వ్యాయామ ఉపాధ్యాయులు ఆయాక్రీడల్లో పాల్గొనే విద్యార్థుల ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు. సందేహాల నివృత్తికి స్కూల్ గేమ్ సెక్రటరీలు ఎవిడి.ప్రసాదరావు 9885310089, వి.భువనేశ్వరి 9494331072 నెంబర్లను సంప్రదించాలన్నారు.

కార్టూ'నిజం'



జిఎస్‌టిపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన

కొవ్వూరు : వ్యవసాయంతో ముడిపడిన అన్ని రకాల యంత్ర పరికరాలు, ఎరువులు పురుగు మందులపై జిఎస్‌టి తగ్గింపు ద్వారా ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చిందని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం జరిగిన సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్‌లో భాగంగా వ్యవసాయ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఎ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కొవ్వూరు మున్సిపాలిటీలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జిఎస్‌టి తగ్గింపుతో ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. వ్యవసాయ పరికరాలు, ఎరువులు, పురుగు మందులపై జిఎస్‌టి భారం తగ్గిందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు మాట్లాడుతూ జిఎస్‌టి తగ్గింపు వల్ల రైతులకు ఆర్థిక భారం తగ్గి కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. ఆర్‌డిఒ రాణి సుస్మిత మాట్లాడుతూ వ్యవసాయ పరికరాలపై జిఎస్‌టి తగ్గింపుతో రైతుల్లో వినియోగ శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ సిహెచ్.శ్రీనివాస రావు, టిడిపి నియోజకవర్గ ద్వి సభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూరపనేని చిన్ని, టిడిపి పట్టణ అధ్యక్షుడు దాయన రామకృష్ణ, సూర్యదేవర రంజిత్, మండల వ్యవసాయ అధికారి ఎ.గంగాధర్ గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

నల్లజర్ల : మండలంలోని నబీపేటలో 'సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్"లో భాగంగా నిర్వహించిన పొలంబడిలో ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన వరి కోత యంత్రాలు, పురుగు మందు పిచికారీ డ్రోన్లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిఎస్‌టి సంస్కరణల వల్ల ప్రజలకు ప్రత్యక్షంగా లాభం చేకూరుతుందన్నారు. రైతులకు సంబంధించి యంత్ర పరికరాలు, ఎరువులపై జిఎస్‌టి తగ్గడంతో ధరలు కూడా తగ్గుతాయన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు, నల్లజర్ల సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ రావూరి వెంకటరమణ, సర్పంచ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : జిఎస్‌టి తగ్గింపుతో రైతులకు సొమ్ము ఆదా అవుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎఒ బి.రాజారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మోర్త పిఎసిఎస్ వద్ద త్రిసభ్య కమిటీ అధ్యక్షులు కరుటూరి వెంకటవరప్రసాద్ అధ్యక్షతన జిఎస్‌టిపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఒ పాల్గొని జిఎస్‌టి తగ్గింపు ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.శ్రీనివాసరావు, తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్, ఎఒ వివివిఎస్.రామారావు, సొసైటీ సిఒ శ్రీను, విహెచ్ఎ దీప్తి, సొసైటీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాళ్లపూడి : జిఎస్‌టి సంస్కరణలపై అధికారులు శుక్రవారం తాళ్లపూడి మెయిన్ బజార్‌లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సేల్స్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తగ్గిన జిఎస్‌టితో ప్రజలకు కలిగే లాభాలను వివరించారు. ఈ ర్యాలీలో అధికారులు, సిబ్బంది, వర్తకులు పాల్గొన్నారు.



నల్లజర్లలో సబ్సిడీ డ్రోన్లు అందిస్తున్న ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు



ఉండ్రాజవరంలో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ



కొవ్వూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - పెరవలి

మండలం నల్లాకులవారిపాలెం ముక్కామల సెంటర్ జాతీయ రహదారి యూటర్న్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. వీరు ఖండవల్లికి చెందిన వారిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఖండవల్లి గ్రామానికి చెందిన కంతేటి పోసియ్య, స్నేహితులు బాతు వెంకటేశ్వరరావు, ఇంజేటి ఇస్సాకు ఈ నెల 2న బైకుపై ఖండవల్లి నుంచి తణుకు బయలు దేరారు. వీరు నల్లాకులవారిపాలెం సెంటర్ వద్ద యూటర్న్ తీసుకొంటుడగా రావులపాలెం వైపు నుంచి వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కంతేటి పోసియ్య (29), ఇంజేటి ఇస్సాకు (49) అక్కడికక్కడే మృతి చెందారు. బాతు వెంకటేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని స్థానికులు ఆసుత్రికి తరలించారు. మృతుడు పోసియ్య భార్య కనక దుర్గ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.వెకటేశ్వరరావు తెలిపారు.

యువకునిపై బీరుబాటిల్‌తో దాడి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామం పోలీస్ స్టేషన్ పరిధిలో గల చక్రి రెస్టారెంట్ వద్ద గురువారం రాత్రి ట్యాక్సీ డ్రైవర్ కొప్పుల మణిబాలరాజు అనే దళిత యువకుడిపై వెంకన్న అనే వ్యక్తి బీరు బాటిల్‌తో దాడి చేశాడు. ఈ దాడిలో బాలరాజు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తోట వెంకటచక్రధర్ నిర్వహిస్తున్న చక్రి రెస్టారెంట్లో వెంకన్న కొంతకాలం పని చేశాడు. అతని ప్రవర్తన బాగోలేకపోవడంతో ఇటీవల అతన్ని పని నుంచి తొలగించారు. దీంతో వెంకన్న మద్యం తాగి హోటల్ యజమాని చక్రిపై గొడవకు దిగాడు. అదే సమయంలో రెస్టారెంట్‌లో ఉన్న డ్రైవర్ మణి బాలరాజు వెంకన్నకు సర్ధిచెప్పే ప్రయత్నం చేశాడు. దీంతో ఆగ్రహానికి గురైన వెంకన్న బియ్యం పేటకు చెందిన తన ఇద్దరు స్నేహితులతో కలిసి బాలరాజుపై దాడి దిగారు. కింద పడేశారు. ఈ సమయంలో వెంకన్న బీరు బాటిల్‌ను పగులగొట్టి బాలరాజు కడుపులో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన బాలరాజును స్థానికులు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్టు ద్రాక్షారామం ఎఎస్ఐ రమణారావు తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

యువకుని అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-తుని

పట్టణంలోని రైల్వే ఫ్లయ్ ఓవర్ కింద తుని నర్సీపట్నం బస్టాండ్ సమీపంలో యువకుడి మృత దేహం కలకలం రేపింది. ముఖంపై తీవ్ర గాయాలతో ముఖ కవళికలు గుర్తుపట్టలేనంతగా ఉన్న యువకుడి మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. తుని రూరల్ సిఐ చెన్నకేశవరావు హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతదేహం లభించిన తీరును బట్టి ఆత్మహత్యగా భావిస్తున్నారు. పట్టాల మధ్యలో రెండు బాగాలుగా ఉన్న పురుషుని మృత దేహన్ని జిఆర్‌పి పోలీసులు శుక్రవారం గుర్తించారు. మతుని వయసు 40-45 ఉంటుందని రైల్వే పోలీసులు తెలిపారు.

చోరీ కేసు నమోదు

ప్రజాశక్తి - జగ్గంపేట

రామవరంలో ముమ్మిడివరపు బ్రహ్మాజీరావు ఇంట్లో చోరీ చోటు చేసుకున్నట్టు వచ్చిన ఫిర్యాదుపై శుక్రవారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి రూ.60 వేలు నగదు చోరీ చేశారని బాధితుడు ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

985 మంది ఆటోడ్రైవర్లకు లబ్ధి

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్లు సేవలో పథకం కింద నియోజకవర్గంలో 985 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూరనుందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.భాగ్యవతి శుక్రవారం తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ రేఖపల్లి సుజాతతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోపాలపురంలో 333 మంది, దేవరపల్లి మండలంలో 393 మంది, నల్లజర్ల మండలంలో 259 మొత్తం 985 మంది లబ్ధిదారులకు రూ.1,47,75,000 నగదు జమవుతుందన్నారు. శనివారం ఎఎంసి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఆటో డ్రైవర్లు సేవలు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఈ పథకానికి అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకునేందుకు హెల్ప్ డెస్క్‌లో సంప్రదించాలన్నారు.

ఆకట్టుకున్న బొమ్మల కొలువు

ప్రజాశక్తి-కడియం

దసరా నవరాత్రుల్లో భాగంగా కడియపులంక గ్రామ దేవత ముసలమ్మ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది. తొమ్మిది మెట్లపై రకరకాల బొమ్మలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ బొమ్మల కొలువును చూసేందుకు పలువురు ఆసక్తిని కనబర్చారు.

జాతీయ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా అంబటి

ప్రజాశక్తి-నల్లజర్ల

జాతీయ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా దూబచర్లకు చెందిన శ్రీ సంఘమిత్ర విద్యాలయ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ అంబటి శ్రీనివాసరావును నియమించామని జిల్లా చైర్మన్ డాక్టర్ ఎన్ఎస్‌వివిఎస్.మణికంఠ తెలిపారు. గురువారం శ్రీనివాసరావకు అధికారికంగా ఐడితో పాటూ నియామక సర్టిఫికెట్‌ను అందించారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని మణికంఠ అన్నారు. జిల్లాలో ఎవరికైనా వినియోగదారుల హక్కులకు సంబంధించిన ఇబ్బందులు తలెత్తే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారుల హక్కుల రక్షణకు కట్టుబడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్యేంద్ర, యోగ గురువు దూబకుంట్ల రాజారావు, ఏలూరు జిల్లా బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ జయలక్ష్మి, సంఘమిత్ర విద్యాలయ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలు తప్పనిసరి : జెసి


ప్రజాశక్తి- కొవ్వూరు


పరిశీలిస్తున్న జెసి మేఘస్వరూప్, ఆర్‌డిఒ తదితరులు

దీపావళి బాణసంచా దుకాణాలు, గోడౌన్లలో భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని జెసి వై.మేఘస్వరూప్ స్పష్టం చేశారు. ఐ.పంగిడి శివారులో ఉన్న బాణసంచా గొడౌన్‌ను శుక్రవారం ఆయన అధికారులతో కలిసి తనిఖీ చేశారు. బాణసంచా తయారీదారులు, అమ్మకం చేసేవారు లైసెన్సులు తీసుకోవడం లేదా రెన్యువల్ చేయించుకోవడం తప్పనిసరి అన్నారు. తయారీ కేంద్రాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం ఐ.పంగిడి గ్రామంలో జిఎస్‌టి ఇంటింటా ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ప్రజలకు లభించే ప్రయోజనాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఆయన వెంట ఫైర్ ఆఫీసర్ వేణు, తహశీల్దార్ ఎం.మెరికమ్మ, పోలీస్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో ఘాట్ల శుభ్రత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


ఘాట్లను శుభ్రం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు

గాంధీ జయంతి సందర్భంగా సిఆర్‌పిఎఫ్ 42 బెటాలియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా నగరంలో కోటిలింగాల రేవు ఘాట్‌ను శుభ్రం చేశారు. సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ ధర్మప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడారు. వ్యక్తి గత శుభ్రతతో పాటూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. పరిసరాల శుభ్రతతో చాలా వరకూ వ్యాధుల నుంచి రక్షణ పొందొచ్చన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించొచ్చన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతా కార్యాక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్‌లు దీపక్‌కుమార్, దినేష్‌కుమార్‌శర్మ, ఇన్‌స్పెక్టర్ శశికుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, బ్రహ్మదేవ్‌యాదవ్, జవాన్లు, మున్సిపల్ సిబంది పాల్గొన్నారు.

అశోక జ్యూయలర్స్ ప్రారంభం

ప్రజాశక్తి-నల్లజర్ల

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ చెంతన నూతనంగా ఏర్పాటు చేసిన ఆశోక జ్యూయలర్స్ షాపు శుక్రవారం ప్రారంభమైంది. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్థానిక ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజుతో కలిసి దీన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. నాణ్యమైన ఆభరణాలను సరసమైన ధరలకు ప్రజలకు అందించాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, టిడిపి మండల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, హజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు షేక్ మీరాసాహెబ్, నాయకులు పాల్గొన్నారు.

గాంధీ, లాల్ బహుదూర్‌శాస్త్రి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కడియం

గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి సేవలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలని ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ అన్నారు. జై జవాన్-జై కిసాన్ సేవా సంస్థ అధ్యక్షులు చిక్కాల ఈశ్వరరావు ఆధ్వర్యంలో కడియం బొబ్బిలిబ్రిడ్జ్ సెంటర్లో మహాత్మ గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రక్షణ శాఖ యుద్ధ పరికరాల సామగ్రి తయారు చేసే మిధాని సంస్థలో సీనియర్ సైంటిస్ట్‌గా సేవలందిస్తున్న కొండేపూడి చంద్రావతి, కార్గిల్ యుద్ధ హీరో సలారి ఎస్.గోవిందరావు, ప్రకీతి సేద్యపు రాష్ట్ర ఉత్తమ రైతు పురస్కార గ్రహీత అన్నందేవుల చంటి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసరావు తదితరులకు సేవ పురస్కారాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోసుగంటి సత్యవతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వెంకటరమణకు చంటిబాబు పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు సుంకర వెంకటరమణను జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు శుక్రవారం పరామర్శించారు. సుంకర వెంకటరమణ ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న చంటిబాబు ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని కుమారుడు సుంకర వీరబాబు, కోడలు ఎంపిపి సుంకర శ్రీవల్లిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని జ్యోతుల ఆకాంక్షించారు. చంటిబాబు వెంట పార్టీ నాయకులు బండారు రాజా, ఇళ్ల అప్పారావుకాపు, తోలేటి రాంప్రసాద్, బి.చిన్నా, ఎన్.బుజ్జి, ఐ.దివానం ఉన్నారు.

పెట్రోల్ బంకులో జెసి తనిఖీలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

అన్నదేవరపేట గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకును జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్ శుక్రవారం తనిఖీ చేశారు. కన్స్యూమర్ లైసెన్స్‌తో సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ బంకు ఏడాదిగా మూతబడింది. తిరిగి రిటైలర్ లైసెన్స్‌గా మార్చి అందుబాటులోకి తేవాలని సొసైటీ నూతన కార్యవర్గం అధ్యక్షులు జి.వెంకటప్రసాద్ కోరికతో ఆ దిశలో చర్యలు చేపట్టారు. ఈ బంకును జెసి శుక్రవారం తనిఖీ ఏశారు. ఆయన వెంట తహశీల్దార్ లక్ష్మీలావణ్య, విఆర్ఒ నాగేశ్వరరావు, సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులున్నారు.

పాలంగిలో పాట్నా హైకోర్టు న్యాయమూర్తి పూజలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పాలంగిలో రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని పాట్నా హైకోర్టు జడ్జి అనుపమ చక్రవర్తి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఓ ప్రయివేటు కార్యక్రమానికి తణుకుకు విచ్చేసిన ఆమె దేవాలయం ప్రాముఖ్యత తెలుసుకొని దర్శనానికి వచ్చినట్లు తెలిపారు. ఆమె వెంట సర్పంచ్ బొక్కా శ్రీనివాస్, ఎస్ఐ, డి.రవికుమార్, పిసి వై.మోహన్ తదితరులున్నారు.

రైళ్ల హాల్టు కోసం నిరసన

ప్రజాశక్తి -కొవ్వూరు

గతంలో మాదిరిగా కొవ్వూరులో వివిధ రైళ్ల హాల్టలను పునరుద్ధరించాలని కోరుతూ రైల్వే పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం ముఖానికి గాంధీ చిత్రంతో ఉన్న మాస్కులు ధరించిన వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గాంధీజీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజుల నుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలిపినా రైల్వే శాఖ స్పందించకపోవడం బాధాకరమన్నారు. కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో గతంలో మాదిరిగా 34 ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టలను కొనసాగించేవరకూ తమ ఆందోళన సాగుతుందని పరిరక్షణ సమితి సభ్యులు వెల్లడించారు.

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-కొవ్వూరు

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన వేములూరు గ్రామానికి చెందిన టిడిపి క్రియాశీలక సభ్యుడు చిన్నం రవికుమార్ కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. శుక్రవారం పట్నంలో టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టిడిపి తరపున భరోసా కల్పిస్తూ సిఎం చంద్రబాబునాయుడు ఈ చెక్కును పంపారన్నారు. భవిష్యత్తులో రవికుమార్ కుటుంబానికి అన్ని విధాల పార్టీ ఆసరాగా ఉంటుందన్నారు. పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోసం ప్రమాద బీమా సౌకర్యం అభినందనీయమన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయుడుచౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరప్పనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, పట్టణ టిడిపి అధ్యక్షుడు దాయన రామకష్ణ, నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు చంటి : గోరంట్ల

ప్రజాశక్తి-కడియం

గ్రామ సర్పంచ్‌గా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అన్నందేవుల చంటి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. విజయదశమి సందర్భంగా మాధవ రాయుడుపాలెం శివాలయం ప్రాంగణంలోని భువనేశ్వరి దేవి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎంఎల్ఎ పాల్గొన్నారు. సర్పంచ్ చంటి భార్య మాజీ సర్పంచ్ విజయ పుట్టినరోజు సందర్భంగా 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, గట్టి సుబ్బారావు, గొల్లపల్లి వెంకటేశ్వరరావు, అన్నందేవుల చిన్నారి, వెలుగుబంటి బులిసత్తిరాజు, అన్నందేవుల రాంబాబు, అన్నందేవుల రాజీవ్‌కృష్ణ, సంగీత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

My Old Name is CHALLAMALLA HEMANTH CHOWDARY, S/o. Challamalla Vijaya Bhaskarao and Challamalla Vijaya Bharati (before divorce of my parents).

My Changed name is **KATRAGADDA HEMANTH CHOWDARY**, S/o. Katragadda Rajendra Prasad and Katragadda Vijaya Bharati (after remarriage of my parents) and the same may be called since today onwards i.e., Since 03-10-2025.

Katragadda Hemanth Chowdary
D.No. 2-81, Katavaram,
Seethanagaram Mandal,
E.G.Dist., Cell: 8985678992

గ్రామపంచాయతీ కార్యాలయము, అనాతవరం

టెండరు ప్రకటన

రి.క. నెం.5/2025 — తేది. 03-10-2025

ముమ్మిడివరం మండలం, అనాతవరం గ్రామపంచాయతీలో 01-09-2025 నుండి 31-3-2027 వరకు గల రెండు సంవత్సరముల కాలము కాంట్రాక్టు పద్ధతిపై ఈక్రింది సేవలు చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 13-10-2025 నుండి 14-10-2025 వరకు కార్యాలయ పని దినములలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు 14-10-2025 తేది సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ఈ సేవలు చేయుటకు నెల ఒక్కంటికి పంచాయతి చెల్లించు మొత్తంలకు ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేసుకోవలసిందిగా తెలియచేయడమైనది. మిగతా వివరములు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకొనవలెను.

వ.నెం.	పోస్టు వివరము	ధరావత్తు
1	కాంట్రాక్టు PWS టాంకు వాచర్-2	500/-

సం/- **మిమ్మితి చిరంజీవి సుబ్రహ్మణ్య శాస్త్రి**, సర్పంచ్, గ్రామపంచాయతి, అనాతవరం
సం/- **సిహెచ్.కె.వి.సురేష్**, పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, అనాతవరం

25 ఏళ్లుగా అన్నదాన సేవ

ప్రజాశక్తి - సీతానగరం

చిన్నకొండేపూడి గ్రామానికి చెందిన వాకపల్లి సూరిబాబు 25 ఏళ్లుగా అన్నదాన సేవలో ఉంటూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. తిరుపతి, వాడపల్లి, తంటికొండ, రంపచోడవరం వంటి వివిధ దేవాలయాలలో జరిగే అన్నదాన కార్యక్రమాలకు బియ్యం, కూరగాయలు, ఇతర సరుకులను క్రమం తప్పకుండా పంపిస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. ముఖ్యంగా, కోరుకొండ మండలం గుమ్మళ్లదొడ్డి వెంకన్నబాబు గుడిలో శనివారం జరిగే మహా అన్నదానానికి 3,500 మందికి సరిపడా సరుకులను చిన్నకొండేపూడి గ్రామ ప్రజల సహకారంతో అందిస్తున్నట్లు సూరిబాబు తెలిపారు. అలాగే అంతర్వేది నరసింహస్వామి గుడి అన్నసంతర్పణకు బియ్యం, గోవులకు నాలుగు లారీల ధానాను కూడా పంపించారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలనుకునేవారు 9063621885 నంబర్‌ను సంప్రదించొచ్చని ఆయన తెలియజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చాగల్లు

పురుగుమందు పిచికారీ చేస్తూ అస్వస్థతకు గురై మరణించిన రైతు కుటుంబానికి చాగల్లు మండలం మానవత శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. మానవత సభ్యులు సమకూర్చిన రూ.11వేలను బాధిత కుటుంబానికి అందించామని మానవతా సంస్థ మండల అధ్యక్షులు జుజ్జువరపు వెంకటకృష్ణప్రసాద్ తెలిపారు. అనంతరం ఆశ్రయ ఫౌండేషన్‌లో 20 మంది రోగులకు పండ్లు అందించారు. సంఘ సభ్యులు గౌస్, తదితరులు వీటిని సమకూర్చారన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, రమణయ్యపేట, గంగరాజు నగర్, Opp. R-4 పద్మనగర్, డో.నెం. 4-10/26రు కాపురస్తులు రొక్కల వెంకటరత్నం నాయుడు గారి కుమారుడు **రొక్కల గుణతేజ** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు యొక్క పాస్‌పోర్ట్ నెం. **U1844749**, తేది 15-11-2019 కలది నా క్లయింటు ది.08-09-2025 తేదీన కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, వలసపాకల, సింహాద్రి నగర్, డో.నెం. 2-193/1రు (పాత అడ్రస్) గల ఇంటి నుండి పైన ఉదహరించిన పద్మనగర్, డో.నెం.4-10/26రు గల ఇంటికి మారుచుంటగా నా క్లయింటు యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. ఎంత వెతికినను కనిపించలేదు. కావున ఈ పాస్‌పోర్టు దొరికిన యెడల నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

బి.కిషోర్ కుమార్, అడ్వకేటు
డో.నెం.1-22-11, F-5, నందిత అపార్ట్‌మెంట్స్,
శ్రీరామ్ నగర్, కాకినాడ,
సెల్: 9391317415, 9154150997

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 19 of 2025

Between:
అడ్డాల రమేష్ **-పిటీషనర్**
మరియు
చిక్కం బాలు నాయుడు & ఇతరులు **-రెస్పాండెంట్లు**

పై నంబరు కేసులో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయవలసినదిగా కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఇందు విషయమై ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల వారు **ది. 06-10-2025వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై తెలియపరచవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేది: 06-10-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
దాసరి శ్రీలత
అమలాపురం — అడ్వకేట్, అమలాపురం
ది.02-10-25 — సెల్: 9949185426

IN THE COURT OF THE DISTRICT MUSIF AT PONNERI
O.S.244/2012

Govindaraj & others ..Plaintiffs
Vs
P.G.Narayana & others ..Defendants

To,
R-4, Mr.Valluri Veerajaju Chowdri
S/o. Valluri Chinna
Sathyaraju, Mandapet Village
& Mandalam
East Godavari District
Andhra Pradesh

NOTICE

Take notice that the above petitioners/ plaintiffs filed O.S.244/2012 for declaration, mandatory and permanent injunction against you, the above suit came up of hearing date 10.10.2025.You should appear in person or through counsel at 10.00A.M. before the above said court failing which the matter will be decided in your absence.

N.R.GOPAALAN
Advocate for the plaintiffs

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 21/2025

Between:
చిక్కం ఏసుబాబు **-పిటీషనర్**
మరియు
1. తిక్కిరెడ్డి నాగబాబు
2. చెక్కపల్లి సురేష్ **-రెస్పాండెంట్లు**

పై నంబరు I.P. లో పిటీషనరు 1వ నెంబర్ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేసి 2వ నెంబర్ రెస్పాండెంట్ పేర ది. 12-05-2025వ తేదీన అమలాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంటు నెం. 4066/25 క్రయ దస్తావేజును రద్దుపరచి సదరు దస్తావేజు దాఖలా ఆస్తిని అనగా అల్లవరం మండలం ఏంట్రుకోన గ్రామపంచాయతీలోని ఆర్.ఎస్. నెం. 116/12 లో య. 0.002 సెంట్లు భూమి 1వ రెస్పాండెంటు తాలూకు క్రెడిటర్స్‌కు అందుబాటులో ఉంచమని కోరుచూ పై నెంబర్ I.P. దాఖలు చేసినారు. కావున ఈ విషయంపై ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల వారు **ది. 07-10-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలియపరచవలెను. లేని ఎడల పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మహమ్మద్ ఇక్బాల్
అమలాపురం — పిటిషనర్ తరపు న్యాయవాది
ది.03-10-25 — సెల్: 9848485961


సమావేశంలో మాట్లాడుతున్న దుర్గారావు

నేడు ఉపాధ్యాయుల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల నిర్మూలన సాధన కోసం శనివారం మండల, పట్టణ కేంద్రాల్లో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీలో అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని ఎపిటిఎఫ్ తూర్పు గోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య డిప్యూటీ కార్యదర్శి జనరల్ దున్నా దుర్గారావు పిలుపునిచ్చారు. మండలంలోని పైడిమెట్ట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు ఈ ర్యాలీపై అవగాహనా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. బైక్ ర్యాలీ విజయవంతం ద్వారా 7న జరగనున్న రాష్ట్ర స్థాయి ధర్నాకు ఉపాధ్యాయులను సమాయత్తం చేస్తున్నా మన్నారు. రాష్ట్ర స్థాయి ధర్నాలో జిల్లా నుంచి వేయి మంది ఉపాధ్యాయులు హాజరయ్యేలా కార్యాచరణను రూపొందించామన్నారు. ఇప్పట కైనా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల నిర్మూలనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాదం శంకరం, కొవ్వూరు జోనల్ కన్వీనర్ సలీం, సీనియర్ నాయకులు షైక్ జానీ, మండల నాయకులు శోభన్ బాబు, రాజా రత్నం, మూర్తి, నాని, భాస్కర్, జీవీకే రాజు, శేషాబాయమ్మ, కనకదుర్గ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ XII అదనపు జిల్లా జడ్జి, పిఠాపురం వారి కోర్టులో
A.S.S.R. 7639/2023
I.A. 338/2024, I.A. 1429/2025

Between:
యర్రమిల్లి సూర్యప్రకాశరావు **-అప్పిలెంటు**
మరియు
దిడ్డి రమణమ్మ, W/o. లేటు సుబ్రహ్మణ్యం, వయస్సు 53 సం॥లు, R/o. డో.నెం. 2-52/ఎ, చిల్లంగి గ్రామం, కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా. **-రెస్పాండెంటు**

పై నెంబరు A.S.S.R. 7639/2023, I.A. 338/2024, I.A. 1429/2025 లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ఎన్నిసార్లు సమన్లు పంపించినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు **ది. 27-10-2025న వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి దావాలో మీకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో శ్రీ కోర్టు వారి ఎదుట తెలియపరచుకొనవలెను. లేని యెడల సదరు A.S.S.R మరియు I.A లలో మిమ్మల్ని పిలిచి ఎక్స్‌పార్టీ చేసి వాదుల పక్షముగా తీర్మానించెదరు.

J.V.S.VIJAY KUMAR, Advocate
Kakinada, Cell: 9059994444

మహారాజశ్రీ సీనియర్ సివిల జడ్జి, రామచంద్రపురం వారి కోర్టులో
I.P. 12/2022

Between:
బలభద్రుని వీర వెంకట నాగ హనుమ సుబ్రహ్మణ్య అకిలేష్ **-పిటీషనర్**
మరియు
1. కొప్పనపూడి రాంబాబు, S/o. ఆచార్యులు, R/o. డో.నెం. 8-95, పాత కాలువ గట్టు, అర్తమూరు, మండపేట మండలం **-5వ రెస్పాండెంటు**
2. తేజ ప్రవీణ్, S/o. కుమార్, R/o. డో.నెం. 1-11, అంగర గ్రామం, కపిలేశ్వరపురం మండలం **-13వ రెస్పాండెంటు**
3. ముత్యం విజయ, W/o. వెంకటేశ్వరరావు, R/o. డో.నెం. 33-33, తర్వాణీపేట, మండపేట **-24వ రెస్పాండెంటు**
4. మద్రి జానకి, W/o. రామారావు, R/o. డో.నెం. 4-44, హెరిటేజ్ ఫ్రిష్ వద్ద, మండపేట **-27వ రెస్పాండెంటు**

పై నెంబరు దావా I.P. 12/2022 లో రెస్పాండెంట్లు అయిన మీరు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 10-10-2025న వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో శ్రీ కోర్టు వారి ఎదుట తెలియపరచుకొనవలెను. లేని ఎడల సదరు I.P. 12/2022 లో మిమ్మల్ని పిలిచి ఎక్స్‌పార్టీ చేసి వాదుల పక్షమున తీర్మానించెదరు.

J.V.S.VIJAY KUMAR, Advocate
Kakinada, Cell: 9059994444

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
G.O.P. 64/2024

Between:
గాడిదల చెల్లారావు **-పిటీషనర్**
మరియు
1. గాడిదల (కాకర్ల) వాణీ పరిమల, W/o. గాడిదల చెల్లారావు, వయస్సు 40 సం॥లు, C/o. కాకర్ల శివశంకరరావు, డో.నెం. 70-1-28/2, 3వ ఫ్లోర్, అల్లూరి సీతారామరాజు బొమ్మ దగ్గర, నాగమల్లి తోట జంక్షన్, కాకినాడ.
2. గాడిదల అన్విత, D/o. చెల్లారావు, వయస్సు 17 సం॥లు, R/o. డో.నెం. 70-1-28/2, 3వ ఫ్లోర్, అల్లూరి సీతారామరాజు బొమ్మ దగ్గర, నాగమల్లి తోట జంక్షన్, కాకినాడ.
3. గాడిదల చతూర్ సిద్దిద్, S/o. చెల్లారావు, వయస్సు 12 సం॥లు, R/o. డో.నెం. 70-1-28/2, 3వ ఫ్లోర్, అల్లూరి సీతారామరాజు బొమ్మ దగ్గర, నాగమల్లి తోట జంక్షన్, కాకినాడ. **-రెస్పాండెంట్లు**

పై నెంబరు దావా G.O.P. 64/2024 లో 2, 3 రెస్పాండెంట్లు మైనర్లు అయినందున 1వ రెస్పాండెంటును 2, 3 వార్ల తరపు గార్డియన్‌గా చూపించడం అయినది. పై నెంబరు దావాలో 1వ రెస్పాండెంటు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు హాజరు నిమిత్తం **ది. 14-10-2025వ తేదీన** కోర్టు వారి ఎదుట హాజరు అయి దావాలో మీకు ఆక్షేపణలు ఉన్నచో పై కోర్టు వారి ఎదుట తెలియపరచుకొనవలెను. లేనిచో సదరు G.O.P. లో మిమ్మల్ని పిలిచి ఎక్స్‌పార్టీ చేసి వాది పక్షముగా తీర్మానించెదరు.

J.V.S.VIJAY KUMAR, Advocate
Kakinada, Cell: 9059994444

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నియోజకవర్గంలోని నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మూడు మండలాలకు సంబంధించి పలు గ్రామాల నుంచి ఇటీవల వివిధ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. వేలివెన్ను రైతు సంఘ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మొత్తం 64 మంది లబ్ధిదారులకు రూ.27.20 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

In the Court of the Civil Judge (Senior Division) at Tadepalligudem
I.A. No. 1180/2025
I.A. No. 577/2024
O.S. No. 32/2024

Between:
Thalala Ganga Raju ***...Petitioner/ Plaintiff***
AND
Ch.Ajay Kumar and another ***...Respondents/ Defendants***

R-2: Kondapaneni Aravinda Kumar, S/o. Appa Rao, aged 30 years, Nabhipeta Village, Nallajerla Mandal, East Godavari District (Old West Godavari District)

పై నంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు ద్వారా సమన్లు/ నోటీసు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పివేయుచున్నారు. కావున **ది. 10-10-2025వ సం॥ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల సదరు పిటిషన్ మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

కోడూరి ఆంజనేయులు
తాడేపల్లిగూడెం — **వి.ఆర్.వి.ప్రసాద్**
ది.04-10-25 — అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపాల్ సివిలు జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.A. No.87/2024, E.P. NO.41/2024 in O.S.No.66/2018

Between:
E.S.S.Ch.V. Prasad & others ...Petitioners
and
D.Krishna & others ...Respondents

To:
R2: Duggada Naga Ratnam, W/o. Late Krishna, 53 years, House wife, D.No.3-5-12, Brownpeta, Samalkota, Samalkota Mandal.
R3: Duggada Ramesh, S/o. Late Krishna, 36 years, House wife, D.No.3-5-12, Brownpeta, Samalkota, Samalkota Mandal.
R4: Duggada Dhanalakshmi, D/o. Late Krishna, 34 years, House wife, D.No.3-5-12, Brownpeta, Samalkota, Samalkota Mandal.
R5: Duggada Nagaraju @ Nagarajuna, S/o. Late Krishna, 32 years, House wife, D.No.3-5-12, Brownpeta, Samalkota, Samalkota Mandal.

పై నెంబరు పిటిషన్‌ను పిటిషనర్లు తమను చనిపోయిన ప్రసాదు వారసులుగా గుర్తించి పిటిషనులో చేర్చమని కోరుచూ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అందుకొనక త్రిప్పి వేయుట వలన శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషను ది.**17-10-2025** తేదీకి మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున పై తేదీనాడు పై కోర్టువారి ఎదుట ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని అభ్యంతరములు యున్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల సదరు పిటిషను మీ పరోక్షములో నిర్ణయించబడునని గ్రహించగలరు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)
K.V.V.Chalapathi
Advocate, D.No.5-161/2,5,
Opp. Sivalayam, Rameswaram
కాకినాడ — Pedapudi Mandal, Kakinada
ది.20-09-2025 — District Cell: 9848260426

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 1911/2021
ఎ.యస్.యస్.ఆర్.నెం. 7824/2021

పార్టీలు:
బాణాల రాధ (డైడ్) మరియు వగైరాలు **...పిటీషనర్లు**
మరియు
కేతినీడి అనిల్ కుమార్ వగైరాలు **...రెస్పాండెంట్లు**

2. మొండి విజయకుమారి, (భర్త) చిన్నారావు, హిందువు, వయస్సు 49 సం॥లు, డోరు నెం. 8-1-396/ఎ/2-యఫ్/1, 4వ అడ్డవీధి, షేక్‌పేట్ దర్గా, ద్వారకానగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
4. మహమ్మద్ అమీరున్నీసా, (భర్త) (లేటు) మహమ్మద్ హబీబుల్లా, ముస్లిం, వయస్సు 41 సం॥లు, డోరు నెం.40-1-8, మంగళవారపు పేట, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
5. మహమ్మద్ రహ్మతున్నీసా, (తండ్రి) (లేటు) మహమ్మద్ హబీబుల్లా, ముస్లిం, వయస్సు 17 సం॥లు, డోరు నెం. 40-1-8, మంగళవారపు పేట, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
6. మహమ్మద్ హాసన్ మహమ్మద్, (తండ్రి) (లేటు) మహమ్మద్ హబీబుల్లా, ముస్లిం, వయస్సు 15 సం॥లు, డోరు నెం. 40-1-8, మంగళవారపు పేట, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.

(రెస్పాండెంట్లు 5 మరియు 6 లు మైనర్లు అయినందున వారి తరపున వారి గార్డియన్ మరియు తల్లి అయిన మహమ్మద్ అమీరున్నీసా)
...రెస్పాండెంటులు

పై పిటీషనర్లు పై అప్పీలు దాఖలు చేయుటలో జరిగిన జాప్యమును క్షమించమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను పై కోర్టులో ది.16-10-2025వ తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట **ది.16-10-2025వ తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను పిటీషనర్ల తరపున నిర్ధారింపబడును.

యమ్.ఆర్. సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్,
30.86-11-11/1, వాడ్రేవునగర్,
రాజమహేంద్రవరం, తిలక్ రోడ్డు,
ది.03-10-2025 రాజమహేంద్రవరం